
పట్టు పరుపుల మీద పడుకున్న నాకు నిద్రాభంగమైంది. భవనం క్రింద నగర సంకీర్తనంటూ భక్తులంతా కంఠాలు చించుకుని బయల్దేరారు. నాకులాగ వీధి కుక్కలకి చిరాకయి కాబోలు "బౌయ్యో"మంటూ అరుస్తూ లేచిపోయేయి వీళ్ళ గొంతులు విని. "హు" అనో చిరాకు నిట్టూర్పు విడిచి అటు తిరిగి వెచ్చగా కాశ్మీరు రజాయి క్రింద మళ్ళీ నిద్రకుపక్రమించా.

క్రింద సెక్రటరీ భాగవతేశం కాబోలు "స్వామీజీ రాత్రంతా ధ్యానంలో వున్నారు. వారు రాత్రసలు నిద్రపోరు. పదింటికి భక్తులకి దర్శనం యిస్తారు" అంటున్నాడు. ఆ మాటలు వింటున్న భక్తుడు ఆనందం, భక్తితో నోటమాట రాక 'కారణజన్ములు' అని గొణుగుకున్నాడు. నాకు నవ్వొచ్చింది. నా బ్రతుకుని యిలా దర్జాగా వెళ్ళదీయడానికి కారణమయిన ఈ జనం నన్ను "కారణ జన్ముడు"అంటున్నారు. నా కంటూ వున్న బ్యాంకు బాలన్సులని, నల్లధనాన్ని, దొంగ బంగారాన్ని, స్మగుల్డు వస్తువుల్ని వాటి మొత్తం విలువని మనసులో ఓసారి మననం చేస్కుని 'అవును.... నేను కారణ జన్ముడ్నే' అనుకున్నా.

భక్తుల ముందుకు "దర్శనం" యివ్వటానికి వెళ్ళేముందు ఒక్కసారి అద్దంలో నా మొహం పరీక్షగా చూసుకున్నా. కళ్ళు ఎర్రగా వున్నాయి. రాత్రి "దోసు" ఎక్కువయ్యి వుంటుందనో ఎక్స్‌ప్లైనేషన్ యిచ్చుకుని.... ఆ దోసు, ఓ బుల్లి లేకపోతే రాత్రి తెల్లారదుకదా అనో చిర్నవ్వు మొహం మీద అతికించుకుని, గడ్డం సవరించుకుంటూ హిమాలయాలనించి ప్రత్యేకంగా నాకోసం వచ్చిన కస్తూరి పరిమళాల్ని పూసుకున్నా. నేనీ విషయంలో మాత్రం స్వదేశీవస్తులఅభిమానినే. ఫ్రెంచి సెంటుల్ని దగ్గరికి రానీను.

యాపిల్ రంగు పట్టు పీతాంబరంతో, ఎర్రటి కళ్ళతో బయటికి వచ్చిన నన్ను చూసి "ఏమి తీక్షణ దృష్టి. ఏమా దివ్య తేజస్సు" అంటూ భక్తులు తమలో తాము గుసగుసలాడుకుంటున్నారు. చేంతాడంత క్యూలో ఓపిగ్గా నిలబడి నాదర్శనం కోసం తహతహలాడిపోతూ, ఒకొక్కరుగా నా ముందుకానుకలు, పళ్ళు.పూలుపెడుతూ, నా కాళ్ళనంటి సాగిలపడి మరీ సాష్టాంగాలుపడుతుంటేరోజూ చూస్తున్న దృశ్యమైనానవ్వొచ్చిందికా నగడ్డంఅతికించి, కాషాయంధరిస్తే చాలు వచ్చేస్తారు చీమల్లా భక్తులు. వీళ్ళకి పాపభీతి ఎక్కువ. పాపాలయితే చేసేస్తారు గాని తనలా మనస్సాక్షి నోరు మూసే ధైర్యం లేక, అర్భకులుగా, భక్తులుగామరో కరి కాళ్ళమీద పడుతున్నారు. వీళ్ళుపాపాలు చేసిన వాళ్ళు. కాని ఆ పాపం కడుక్కోవడానికి మరో పాపాల భైరవుడి కాళ్ళమీద పడటం చూస్తేనే నవ్వొస్తోంది. మౌనవ్రతం పేరుతో బయటివాళ్ళతో మాట్లాడను కాబట్టే ఇలా నాలో నేను వీళ్ళ అజ్ఞానానికి నవ్వుకుంటూ ముచ్చటపడుతూ వుంటాను.




భాగవతేశం దగ్గరిగా వచ్చి, "మిలియనీర్ రంగస్వామిగారు తమ కష్ట సుఖాలను మీకు విన్నవించుకుంటార్ట" అన్నాడు. వెంటనే దిగ్గున లేచాను. ఇంకా సామాన్య భక్తుల క్యూ సగం వుంది. వాళ్ళకోసం మరో గంట ఇక్కడ నడుం నొప్పిపుట్టేటట్టు కూర్చుని, చెయ్యెత్తి ఆశీర్వాదాలు తెల్పడానికి నాకు ఓపిక లేదు. అందుకే గబగబ లేచి రావిచెట్టు వైపు కదిలాను. నా వెనకాలే రాబోతున్న భక్తులని భాగవతేశం ఆపేశాడు "స్వామీజీకి ఏకాంతం అవసరం. ఆ రావిచెట్టు కింద కూర్చుని ఆయన ధ్యానంలోకి వెళ్ళిపోతారు" అన్నాడు వెనకాలే రంగస్వామి మాత్రం వడివడిగా వస్తూ తన కష్టం దుఃఖం, కన్నీళ్ళు ఏకరువు పెట్టసాగాడు. యిక దానికి అంతూ పంతూ వుండదు. ఆ సంగతి నాకు తెలీనిది కాదు. కాని స్వామీజీ అన్నవాడికి సహనం ముఖ్యం. గబగబ వెళ్ళిపోతూ ఒకచోట ఆగి కొద్ది దూరంలో వున్న భాగవతేశం కేసి చూశా. నా చూపులోని భావం గ్రహించి అతను తల వూపాడు. నేను కళ్ళలోకి దయనంతా కూడ దీసుకుని చూపుడు వ్రేలితో క్రింద చూపించి తల ఆడించి వెళ్ళిపోయాను. ఈ వృత్తికి నటనకూడా చాలా ముఖ్యం.

రావి చెట్టు చప్టా మీద చతికిలపడుతూ, ధ్యానం కాదుగాని, ఈ వెధవ జనం కోసం పనరాని పాట్లు పడుతున్నా అనుకుంటూ, కళ్ళు మూసుకుని నిట్టూర్చా. మెల్లిగా రెండు రోజుల క్రితం స్పెషల్‌గా పై అంతస్తులో ప్రొజక్టరు పుణ్యమా అని చూసిన బ్లూ ఫిల్మ్‌ని జ్ఞాపకం తెచ్చుకుంటూ ఆనంద పారవశ్యంలో మునిగిపోయాను. ధ్యానమంటే యిదీ అనిపించింది. బుద్ధుడు బోధి వృక్షం క్రింద మానవుల కష్టదుఃఖాలకి కారణం ఆశని జ్ఞానోదయం అయినట్టు, నాకీరావిచెట్టుకింద బ్లూ ఫిల్ముల గొప్పదనం గురించి జ్ఞానోదయం కల్గింది.

నేను వేలుపెట్టి చూపిన ప్రదేశాన్ని తవ్వేసి, చిన్న పంచ లోహాలతో చేసిన లక్ష్మి విగ్రహాన్ని తీశాడు రంగస్వామి. "ఆహా.... స్వామి నన్ను కరుణించారు.... నా జన్మ ధన్యమయింది" అని తన్మయానందంతో తన పాతిక కిలోల శరీరాన్ని

చూస్తుకుంటూ వెళ్ళిపోయి ఓ చెక్కు సెక్రటరీ భాగవతేశానికి అందించి. నాకు దూరం నించే సాష్టాంగపడి. ఏ. సి. కారులో వెళ్ళిపోయాడు.

దూరంగా నేను కట్టించిన వేద పాఠశాల నించి వేదాల వల్లె వినిపిస్తోంది. పిల్లలంతా ధోవతీలు కట్టి. పిలకలు పెట్టుకుని. జంధ్య ప్పోగులు వేసుకుని ఉపనిషత్తుల్ని. వేదాల్ని ముక్తకంఠంతో వల్లెవేస్తున్నారు. యివి చదువుకుని భవిష్యత్తులో వాళ్ళేం జీవనోపాధి సంపాదించుకుంటారు? ఇంగ్లీషు చదువులకున్న వాల్యూ. గౌరవం దీనికి లేదు గదా? యింగ్లీషు చదువు గుమాస్తాలని తయారుచేస్తోంది అంటూ ఘోషచేస్తారు మన వాళ్ళు. మరి సంస్కృతం పూర్వం ఏం సృష్టించింది—అహంభావులైన పండితుల్ని తప్ప! సంస్కృతం వేద భాషనే పిచ్చి అభిప్రాయం ఒకటుంది వీళ్ళల్లో. నేనుగాని యింగ్లీషు స్కూలు పెట్టానంటే మాత్రం భక్తకోటి మొహాలు ముడుస్తాయి. వేద పాఠశాల పెట్టి. అటు యింగ్లీషుని అరిగించుకున్న బయట ప్రపంచంలోకి వెళ్ళలేక యిటు లిమిటేషన్సుతో నిండిన ఈ ముసలితరపు సెంటిమెంట్ సంస్కృత ప్రపంచలో బ్రతకనూలేని త్రిశంకు యువకుల్ని తయారుచేస్తున్నా. కాబట్టే నేను "వేదరక్షకుడననీ. సంస్కృత పుద్ధారకుడ"ననీ వాళ్ళ నమ్మకం.

స్వామీజీ అన్నవాడు సంస్కృతం ముక్క తెలీకపోయినా, వేద పాఠశాలలు పునరుద్ధరించాలి. జాలి ఏ కోశానా లేకపోయినా అనాధ శరణాలయాలు కట్టించాలి. గుళ్ళు గోపురాలకి విగ్రహాల్ని ప్రతిష్ఠ చేయిస్తూ. దేశంలో హైందవ మతాన్ని పునరుద్ధరించాలి, ఒక పక్కని కుల భేదాన్ని భరించలేక హిందువులంతా మూకుమ్మడిగా బౌద్ధమతం. ముస్లిం మతం. క్రైస్తవమతం తీసుకుంటుంటే....! యివన్నీ నా స్వామీజీ బిజినెస్సు మూడు భక్తులు. ఆరు నోట్లుగా వర్ధిల్లటానికి పల్లి పిటీ లాంటివి!

మరో రెండు గంటలు మెల్లిగా నత్త నడక నడిచాక పుదరంలో మెల్లిగా ఆకలి సలుపులా ప్రవేశించింది. కళ్ళు తెరిచాను. కళ్ళముందు బంగారపు పువ్వులు పొదిగిన వెండి పళ్ళెంలో ఒక అర్టిపండు. గ్లాసుపాలు భక్తిగా పెట్టాడు శిష్యకోటిలో ఒకడు. అవి కానిచ్చి. లేచి భవనం వైపు నడక సాగించాను. భవనం పక్కగా వున్న కుటీరాల ముందు కూర్చుని నూలు వడుకుతున్న. ఆకులు కుడుతున్న భక్తులంతా లేచి వంగి నమస్కారాలు పెడుతున్నారు.

సుడిగాలిలా వచ్చి నా కాళ్ళమీద పడింది



(అ)ధర్మో రక్షతి రక్షితః

—జయ


# గాధావళి

## నిజాయితీ

అవకాశం లభిస్తే తరతరాలవారు తిన్నా తరిగిపోని ఆస్తులు సంపాదించుకోవాలనే పుబలాటం పెచ్చు పెరుగుతున్న కాలమిది. కాని అందరూ అలా వుండరన్న విషయం విస్మరించరాదు.

నవ కర్ణాటక నిర్మాతగా ప్రశస్తిగాంచిన మోక్షగుండంవిశ్వేశ్వరయ్యగారుస్వయంగా మైసూరు దివాన్ పదవి నుండి విరమించుకొన్న వెంటనే సరైన అద్దె ఇంటి కోసం ప్రయత్నించారు. చివరికో చిన్న ఇంట్లో చేరి సంతోషంగా కాలం గడుపుతూ వుండేవారు. ఈ సంగతి విన్న దివాన్ మీర్జా ఇస్మాయిల్ గారు విశ్వేశ్వరయ్య గారిని కలుసుకుని ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి అన్ని వసతులూ గల ఇంటిని నిర్మించి ఇస్తామన్నారు. విశ్వేశ్వరయ్యగారునవ్వుతూ "మీర్జాగారు. సరేకాని ప్రభుత్వ నిబంధనల మేరకు అద్దె వసూలు చేసేటట్టయితేనే ఆ ఇంట్లో వుంటాను" అన్నారు.


—జొన్నమద్ది హనుమచ్ఛాస్త్రి



ఒక ఆకారం. ఆ ఆకారం తాలూకు మనిషి లాయియర్ ధనపాల్. "మీకెన్నో విన్నవించుకున్నా. స్వామీ. మీరు కరుణిస్తారనుకున్నా. మీకెన్నో వేలు సమర్పించుకున్నా కాని ఈ కోర్టుకేసులో ఓడిపోయా...." అతని మాటలు పూర్తికాకుండానే నేను సూటిగా అతనికేసి చూస్తూ. "తప్పదు నాయనా....కర్మఫలం అనుభవించక తీరదుకదా" అని నడక సాగించాను. ధనపాల్ ఏడుపు నాకింకా అలలుగా వినిపిస్తోంది. 'డామిట్ ఈ కేసు నెగ్గితే మరిన్ని వేలు ధనపాల్ దగ్గర గుంజే అవకాశం వుండేది. యిప్పుడది చెల్లిపోయింది' అని మనసులో చిరాకుపడ్డా. యిదంతా చూసిన భక్తులు "ఆహా స్వామీజీ ఎంత చక్కగా సెలవిచ్చారు....ఆయన మాయకి అతీతులు" అని తలలూపుకుంటూ అద్భుతపడుతున్నారు.

నేను మాయకి అతీతుడ్నో. కాదోగాని ఆకలికి మాత్రం కాదు. పిచ్చి భక్తులు.... ఒక అరటిపండుతో. యిన్ని పాలతో యిలా నిగనిగలాడుతూ. నునుపు తేరి ఎలా కనిపిస్తున్నా ననుకుంటున్నారు? అది సాధ్యమా అనే ఆలోచన లేదు వీళ్ళలో. సాధ్యంకానిది చేస్తున్నా అని మురిసిపోతున్నారే తప్ప. అది "నటన" అని గ్రహించలేక పోతున్నారు.

భవనం పై అంతస్తులోకి నాకు. భాగవతీశానికి తప్ప మిగతా ఆత్మీయ శిష్యులకు గాని. అభిమాన భక్తులకుగాని ప్రవేశం లేదు. లోపలికి ప్రవేశించగానే చల్లటి ఏ సి. అలలు నన్ను కావలించుకున్నాయి. టేబిల్ మీద వెండి గిన్నెల నిండుగా పదహారు రకాల కూరలున్నాయి. అన్నీ మూతలు తీసి చూశాను. వెంటనే నా కను బొమ్మలు ముడిపడ్డాయి. "భాగవతేశం". ఆ అరుపుకి పక్కగదిలో నాకోసం వెయిట్చేస్తున్న భాగవతేశం పరుగునవచ్చాడు. "ఫిష్ లేదేం?" నా కంఠం కరుగ్గా వుంది. మొహం కోపంతో ఎర్రబారింది. "బయట భక్తులకి తెలీకుండా ఫిష్ వండించి తీసుకురావడం కష్టమవుతోంది" అన్నాడు మొరపెట్టుకున్నట్టుగా. "మాంసం.... ఎగ్.... వున్నా నాకు సరిపడదు. ఫిష్ వుండి తీరాలి. జ్ఞాపకంపెట్టుకో" అని వైట్ హార్స్ ఓపెన్ చేసి భోజనానికి ఉపక్రమించా.




తర్వాత సాయంత్రం ఐదువరకు భుక్తాయాసపు నిద్ర. ఆరింటికి భక్తుల సమావేశంలో కంఠస్థం పట్టిన భగవద్గీత శ్లోకం అప్పజెప్పా. "ఏమా కంఠస్వరం. అద్భుతం" అంటూ భక్తులు రోజులానే ఈరోజూ అద్భుతపడ్డారు. భక్తుల గార్దభ భజన కీర్తనల్ని ఎలాగో భరిస్తూ. నిన్న రాత్రి విన్న బీటిల్స్ మ్యూజిక్ జ్ఞాపకం చేసుకుంటూ ఓ అరగంట ఓపికపట్టా.

మళ్ళీ ఏకాంత ధ్యానం చేసుకోవాలనే వంకతో భవనానికి వచ్చి అల్పాహారం- అంటే మూడురకాల స్వీట్సు. ఆరురకాల హాట్సు కానిచ్చి "రమణి" బుక్కు చదువుకుంటూ రసానందంలో పడ్డా. కింద భక్తశిఖామణులు భజనని తారాస్థాయిలోకి దింపారు. 'ఆహా.... స్వామి ధన్యులు. ఆయన ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ధ్యానంలోకి వెళ్ళగలరు. మనలాంటి సామాన్యులకి అది సాధ్యం కాదు కాబట్టే భజనలు. కీర్తనలు చేసుకుంటూ ఆ పరమాత్ముడి దయకి. స్వామీజీ ఆదరానికి పాత్రులం కావాలి? యిదీ వాళ్ళ మనసుల్లో ఆలోచన.

పుస్తక పఠనం అయ్యాక. డిన్నర్ ఫిష్తో ఫినిష్ చేసి రమ్. జిన్లతో. బ్లూ ఫిలిం సుందరీమణుల సోయగాల్ని ఆస్వాదిస్తూ పక్కనున్న సప్లయి సుందరిని ఆనందిస్తూ ధ్యానంలోకి వెళ్ళిపోయాను.

క్రింద భక్తులు రేపటి పంటల కోసం

కూరగాయలు తరుగుతూ కీర్తనలు పాడుకుంటున్నారు. యిలా నా లైఫ్‌లో ఓరోజు హిస్టరీ ఎందుకు చెప్పానంటే.... నా పాపం బద్దలవుతుందని మీరు అప్పుడప్పుడు తెలివిగా అరుస్తూ వుంటారు. కాని నన్ను ఏ ప్రజలకైతే పరమ శత్రువునని మీరు దుయ్యబడుతున్నారో, ఆ ప్రజలే నన్ను కంటికి రెప్పలా చూసుకుంటూ రక్షిస్తున్నారు. వాళ్ళ బాగు కోసం మీరేదో చేద్దామని నా మీద పడాలనుకుంటే మాత్రం నా ప్రజలు మీ ఎముకల్లో సున్నం వుంచరు. వాళ్ళ అజ్ఞానమే నాకు శ్రీరామరక్ష. నేను రక్షిస్తున్న ధర్మం నన్ను రక్షిస్తోంది. నా కది చాలు. ధర్మోరక్షతి రక్షితః!



## లక్ష్మీ!

పిల్లికి బిచ్చం పెట్టనివారు
తల్లీ! నీకు ఆత్మబంధువులు
అవినీతిని ఆశ్రయించినవారు
అమ్మా! నీకు ఆప్తమిత్రులు
నన్నిలా నీతి పథాన బతకనీ
నీ కరుణా కటాక్షాలు వద్దు నాకు
లక్ష్మీ!

—చల్లా రాధాకృష్ణశర్మ


మిలమిల మెరిసే చీరెలలో కళకళలాడే స్త్రీ లోకం!

పండుగ చీరెలు పలురకాలలో పెళ్ళి పట్టు చీరెలు పలు విధాలలో
నవ్యమైనవి - నాణ్యమైనవి ఎన్నో మరెన్నో!



Ph: 61139

**బనారస్ శారీహౌస్**

(ప్రత్యేక పట్టు చీరెల షో రూమ్)

J.D. హాస్పిటల్ రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2







## తలలు రెండూ కలిసినప్పుడు పేలకు లభిస్తుంది కొత్త నివాసం

స్కూలు గాని, ఇల్లు గాని, థియేటరు గాని కావచ్చు పేలు వ్యాపించెండటానికి ఇదే అవకాశం.

లైసిల్‌లో అల్కహాల్ లేదు.

ఇతర పేల మందులవలే లైసిల్ ఇగిరిపోదు. ఇది మీ తల, జుట్టులో ఉండే తేమను, పోషణనిచ్చే ముఖ్యమైన నూనెలను లాగేసి జుట్టు పొడిగా, బిరుసుగా తయారయేలా చేయదు. చుండ్రు పట్టనివ్వదు.

లైసిల్ ఆయుర్వేద పద్ధతిలో రూపొందించిన నూనెలు గలది

సువాసనచిందే లైసిల్ పేలనూ, ఈళ్ళనూ చంపివేసే పనేగాక తలకు, జుట్టుకూ పోషణను సమకూర్చి చుండ్రు పెరగకుండా చేస్తుంది.

ఎందరెందరో డాక్టర్లు లైసిల్ వాడమని సలహా ఇస్తారు.

**సత్వరం సురక్షితం ఫలప్రదం**

**సుజానిల్ కెమో ఇండస్ట్రీస్**
గణేశ్ నగర్, చించ్‌వాడ్, పూనా-411 033




సుజానిల్స్
**లైసిల్**
సుగంధిత పేల సంహారిణి

Expresso/SCI/80/TL



7 వ తరగతి, 10 వ తరగతి, మెట్రిక్, ఇంటర్ (తెలుగు మరియు ఇంగ్లీషు మీడియం) విద్యార్థులకు అపూర్వ అవకాశం. పరీక్షలకు తయారు కాలేదని నిరుత్సాహపడవద్దు. 20 సంవత్సరాల అనుభవముకల ఉపాధ్యాయులచే సబ్జక్టుకు రెండు ఇంపార్టెంట్ పేపర్లు సెలక్టు చేయబడినవి. గత పరీక్షలలో 80% నుండి 100% వరకు సెలక్టు ప్రశ్నలు వచ్చినవి. క్లాసు, మీడియం, గ్రూపు వ్రాస్తూ రు. 11-50 ఎం. ఒ. చేసిన ఇంపార్టెంట్ సెట్టు పంపగలము.

**B. S. CHANDRA PUBLICATIONS,**
27-23-59/4, GOPALAREDDy ROAD,
VIJAYAWADA-2


SUVARNA